విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల శుక్రవారం 31 జనవరి 2025 పేజీలు : 7 వెల : 2.00


## టెన్త్ విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్



టెన్త్ విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ప్రభుత్వ పాఠశాలలో చదివే పదవ తరగతి విద్యార్థులకు సాయంత్రం వేళ స్నాక్స్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు అన్ని జిల్లాల డీఈవోలకు స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నర్సింహారెడ్డి 2025, జనవరి 29న ఆదేశాలు జారీ చేశారు. 2025 ఫిబ్రవరి 1వ తేదీ నుంచి మార్చి 20 వరకు మొత్తం 38 వర్కింగ్ డేస్ స్నాక్స్ ఇవ్వాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. 2025, మార్చి 21వ తేదీ నుంచి తెలంగాణలో పదవ తరగతి పరీక్షలు జరగనున్న విషయం తెలిసిందే. పరీక్షలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు స్నాక్స్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ నిర్ణయం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఫిబ్రవరి 14న ముగియనున్న మహా కుంభమేళ



ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగరాజ్ వేదికగా మహా కుంభమేళ కొనసాగుతోంది. నిత్యం కోట్లాది మంది భక్తులు.ఈ మహా కుంభమేళలో పాల్గొంటున్నారు. అందుకోసం దేశ విదేశాల నుంచి భక్తులు ఈ కుంభమేళకు తరలి వస్తున్నారు.ఇటీవల ప్రారంభమైన ఈ మహా కుంభమేళ.. ఫిబ్రవరి 14వ తేదీతో ముగియనున్నాయి. ఈ నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల్లోని ఆర్టీసీ సైతం ఈ మహా కుంభమేళకు ప్రత్యేక బస్సు సర్వీసులు నడిపేందుకు సంసిద్ధత వ్యక్తం చేస్తోంది.తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల నుంచి.. అంటే మారుమూల ప్రాంతాల నుంచి సైతం ఈ మహా కుంభమేళలో పాల్గొనాలనుకొంటున్న భక్తులకు ఈ మహాదవకాశం కల్పించనుంది. అయితే కుంభమేళకు 40 నుంచి 50 మంది ప్రయాణికులు తప్పని సరిగ్గా ఉండాల్సి ఉంటుంది. అలా వారు.. తమ పరిధిలోని బస్సు డిపోకు చెందిన ఉన్నతాధికారులను సంప్రదిస్తే చాలని అంటున్నారు.ఈ మహా కుంభమేళకు వెళ్లి రావాలంటే.. ఒక్కొక్కరికి రూ.10 నుంచి రూ. 15 వేల వరకు ఖర్చు అవుతోందంటున్నారు. భోజనాలు, టిఫిన్లు అన్ని ఆర్టీసీ వారే సమకూరుస్తాని చెబుతున్నారు. దీనిపై డిపో ఉన్నతాధికారులతో ముందుగానే సంప్రదిస్తే.. కండిషన్‌లో ఉన్న బస్సులు ఏర్పాటు చేసి.. అదనపు సిబ్బందిని సైతం ఏర్పాటు చేసే అవకాశముంది.

## దివ్యాంగులకు రేవంత్ సర్కారు గుడ్‌న్యూస్



తెలంగాణ ప్రభుత్వం దివ్యాంగులకు శుభవార్త చెప్పింది. రాష్ట్రంలోని ప్రభుత్వ ఎయిడెడ్ ఉన్న విద్యాసంస్థల్లో దివ్యాంగులకు 5 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది.విద్యా సంస్థల్లో ఆయా వర్గాల ప్రవేశాలకు గరిష్ఠ వయో పరిమితిలోనూ ఐదేళ్ల మినహాయింపు ఇచ్చింది. దివ్యాంగుల హక్కుల చట్టంలోని నిబంధనల మేరకు ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టింది. దివ్యాంగులను ఐదు కేటగిరీలుగా విభించి, ఒక్కో కేటగిరి వైకల్యానికి ఒక్కో శాతం రిజర్వేషన్ అమలు చేయనుంది. ఈ మేరకు ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా ఉత్తర్వులు జారీ చేశారు.దృష్టిలోపం– ఏ కేటగిరి,వినికిడి లోపం, మూగ – బీ కేటగిరి,అంగవైకల్యం – సీ కేటగిరి, మానసిక వైకల్యం – డీ కేటగిరి, ఒకటికి మించిన వైకల్యాలు – ఈ కేటగిరిగా విభజించింది.ఈ కేటగిరీల అభ్యర్థులకు విద్యా సంస్థల్లో ప్రవేశాలకు ఒక్కోశాతం చొప్పున రిజర్వేషన్ అమలు చేయనుంది. ఈ రిజర్వేషన్ రొటేషన్ కింద కొనసాగుతుంది. ఉదాహరణకు ఒక కేటగిరీలో అర్హులైన అభ్యర్థులు లేకుంటే తదుపరి రిజర్వేషన్ కేటగిరీ అభ్యర్థికి అవకాశం కల్పిస్తారు. ప్రవేశాల్లో దివ్యాంగులైన అభ్యర్థులే లేకుంటే.. ఆ ఖాళీలను సంబంధిత రిజర్వుడ్ (ఎస్సీ ఎస్టీ, బీసీ..) వర్గాల్లోని సాధారణ అభ్యర్థులతో మెరిట్ ఆధారంగా భర్తీ చేస్తారు.

## ఎన్నికల కోడ్‌ను పకడ్బందీగా అమలుచేయాలి: పమేలా సత్పతి




ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినందున జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్‌లో ఎన్నికల కోడ్‌పై అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన తేదీ నుంచి ప్రక్రియ పూర్తయ్యేంత వరకు కోడ్ అమలులో ఉంటుందన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఉన్న రాజకీయ నాయకులకు సంబంధించిన ఫొటోలు, ప్రకటనలు, పోస్టర్లు, బ్యానర్లు తొలగించాలన్నారు. సరైన పత్రాలు లేకుండా రూ.50 వేల కంటే ఎక్కువ నగదును తరలిస్తే సీజ్ చేయాలని ఆదేశించారు. అధికారులు ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నియమనిబంధనలు, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం రోడ్డు భద్రత మాసోత్సవాలపై వైద్యశాఖ, ఆర్టీసీ, పోలీస్, ఎక్సైజ్, విద్యాశాఖ అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీకిరణ్, కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్, డీఆర్వో పవన్ కుమార్, ఆర్డీవో మహేశ్వర్ ల్గొన్నారు.

## సిద్దిపేటలో ఘోరం:

బండరాళ్లు మీద పడి ఇద్దరు మృతి.. 5 మందికి గాయాలు..




సిద్ధిపేట జిల్లాలో ఘోరం జరిగింది.. పొట్టకూటి కోసం ఉపాధి హామీ పనికి వెళ్లిన కూలీలు.. పని చేస్తుండగానే మృతి చెందారు. జిల్లాలోని అక్కన్నపేట మండలం గోవర్ధనగిరి గ్రామంలో చోటు చేసుకుంది ఈ ఘటన.బండరాళ్లు పడి ఇద్దరు మృతి చెందగా.. 5 మందికి గాయాలైనట్లు తెలుస్తోంది. గురువారం ఉపాధి హామీ చేస్తుండగా బండరాళ్లు పడి ఇద్దరు కూలీలు మృతి చెందగా.. 5 మందికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. బాధితులంతా ఒకే గ్రామానికి చెందినవారు కావడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.మృతదేహాలను పోస్ట్ మార్టం నిమిత్తం సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## అమెరికాలో రోడ్డు ప్రమాదం హైదరాబాద్ వాసి మృతి



అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఖైరతాబాద్ ఎంఎస్ మక్తావాసి మహమ్మద్ వాజిద్(28) మృతి చెందాడు. ఇతడు ఎంఎస్ చదివేందుకు అమెరికా వెళ్లి, చదువు పూర్తి కాగా పార్ట్‌టైం ఉద్యోగం చేస్తున్నాడు. చికాగో నుంచి 500 కి.మీ. దూరంలో ఉన్న టాంగో వెళ్లి తిరుగు ప్రయాణంలో ఉండగా ఐవా వద్ద ఓ భారీ ట్రక్కు ఇతడు ప్రయాణిస్తున్న కారును ఢీకొనడంతో మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. భారత కాలమానం ప్రకారం బుధవారం ఉదయం 4 గంటలకు ఈ ప్రమాదం జరిగింది. ఇతడి తండ్రి మహమ్మద్ ఐజాజ్ జలమండలి ఉద్యోగి కాగా తల్లి షమీం బేగం గృహిణి. ఖైరతాబాద్ యూత్ కాంగ్రెస్ నాయకుడిగా పనిచేసిన వాజిద్ మృతితో ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ ఆయన ఇంటి వద్దకు వచ్చి కుటుంబసభ్యులను పరామర్శించారు. వాజిద్ ప్రస్తుతం ఎన్ఆర్ఐ కాంగ్రెస్ కమిటీ మైనారిటీ విభాగం సభ్యుడిగా ఉన్నాడు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## నెల ముందుగానే మండే ఎండలు...
## ఫిబ్రవరిలోనే దబిడి దిబిడే




గత మూడు నెలలుగా ప్రజలను గజగజ వణికించిన చలి కాలానికి ఎండ్ కార్డు పడే టైమ్ వచ్చింది. ప్రతి యేటా నవంబర్ నెలలో మొదలయ్యే వింటర్ సీజన్ ఫిబ్రవరితో ముగియనున్న విషయం తెలిసిందే.మరో రెండు రోజులు అయితే జనవరి ముగిసి.. ఫిబ్రవరి నెలలోకి అడుగు పెట్టబోతున్నాం. సాధారణంగా సంక్రాంతి పండుగ తర్వాత నుంచి చలి ప్రభావం తగ్గుతూ వస్తోంది. ఫిబ్రవరి నాటికి పూర్తిగా వింటర్ సీజన్ ముగిసి.. మార్చి మొదటి నుంచి వేసవి కాలంలోకి ఎంట్రీ ఇస్తాం. దాదాపు నాలుగు నెలల పాటు చలికి వణికిపోయిన ప్రజలు ఇక భానుడి ప్రతాపానికి భగ భగ మండిపోతారు. రోజు రోజుకు పెరిగిపోతున్న కాలుష్యం వల్ల ప్రతి యేటా ఎండలు మండిపోతున్నాయి. ఈ తరుణంలో వాతావరణ శాఖ ప్రజలకు మరో 'మండి' పోయే వార్త చెప్పింది. ఈ ఏడాది ఒక నెల ముందుగానే అంటే.. ఫిబ్రవరి నుంచే ఎండలు దంచి కొట్టే అవకాశం ఉందని తెలిపింది. సహజంగా జనవరి, ఫిబ్రవరి నెలల్లో హైదరాబాద్ చాలా చాలా కూల్?గా ఉంటుంది కానీ మారిన వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ఈ సారి ఒక నెల ముందుగానే ఎండలు మండిపోయే ఛాన్స్ ఉందని పేర్కొంది వాతావరణ శాఖ.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు సీఎంపిఎఫ్ పాస్ బుక్కులను వెంటనే ఇవ్వాలి



**-ఏఐటీయూసీ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య..**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 30 ( మన వార్తా ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులందరికీ 2024 సంవత్సరం మార్చి వరకు అప్డేట్ అయిన సీఎంపిఎఫ్ పాస్ బుక్కులను తక్షణమే ఇవ్వాలని,కొత్తగా సీఎం పిఎఫ్ నెంబర్ వచ్చిన వారికి పాస్ బుక్కులను ఇవ్వాలని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్. ఏఐటిసి కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య డిమాండ్ చేశారు.గురువారం నాడు కొత్తగూడెం కార్పొరేట్ లోని సివిల్ డిపార్ట్మెంట్, నర్స్ క్వార్ట్స్ కాంట్రాక్ట్ కార్మికుల జనరల్ బాడీ సమావేశాల్లో కృష్ణయ్య పాల్గొని మాట్లాడుతూ ఎప్పటికప్పుడు సీఎం పిఎఫ్ లో కట్ అయిన డబ్బులను అప్డేట్ చేసి కాంట్రాక్ట్ కార్మికులకు తెలియజేయవలసి ఉన్నదని తెలిపారు. కొంతమంది కాంట్రాక్టర్లు మారిపోయినప్పటికీ కాంట్రాక్ట్ కార్మికుల ఖాతాలలో ఎంత డబ్బులు ఉన్నాయో తెలియక కాంట్రాక్ట్ కార్మికులు గందరగోళపడుతున్నారని తెలిపారు.తక్షణమే సింగరేణి అకౌంట్స్ అధికారులు,వివిధ విభాగాల హెచ్ఓడి లు చర్యలు తీసుకొని కాంట్రాక్ట్ కార్మికులందరికీ అప్డేట్ అయిన సీఎంపిఎఫ్ పాస్ బుక్కులను తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎం.చంద్రశేఖర్, నరసింహరావు, వినోద,అనసూర్య,లక్ష్మి, శంకర్,రమణ, అప్పారావు,సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

## గద్దర్ పై చేసిన అనుచిత వాఖ్యలను బండి సంజయ్ వెనక్కి తీసుకోవాలి



**– నేర చరిత్ర కలిగిన ఏకైక పార్టీ బీజేపీ పార్టీ..**

**– కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు అకినపల్లి శ్రీకాంత్...**

**కమలాపూర్ జనవరి 30(మనవార్త ప్రతినిధి కళ్యాణ్ )**

ప్రజా యుద్ధ నౌక గద్దర్ ని అవమానపరిచేలా కేంద్ర హెూం శాఖ సహాయక మంత్రి బండి సంజయ్ అనుచిత వాఖ్యలు చేయడం సరైనది కాదని కమలాపూర్ యువజన కాంగ్రెస్ నాయకులు ఆకినపల్లి శ్రీకాంత్ అన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ సాహిత్య రూపకల్పం ద్వారా తెలంగాణ రాష్ట్ర సాధనలో క్రియాశీలకంగా ప్రజలను చైతన్యపరుస్తూ పోరాడిన ప్రజా యుద్ధ నౌక గద్దర్ పై అర్థరహితంగా బండి సంజయ్ మాట్లాడడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. బీజేపి నేతలను హత్య చేయించిన గద్దర్ కు అవార్డు ఇవ్వాలా అంటూ నిరాధార ఆరోపణలు చేస్తూ మీడియా సాక్షి గా మాట్లాడిన సంజయ్ కేంద్ర మంత్రిగా ఉంటూ అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. గద్దర్ బీజేపీ వాళ్లని ఎవరినైతే చంపినారో వాళ్ళ పేర్లు కూడా చెప్పాలని బిజెపి చరిత్ర దేశ ప్రజలకు స్పష్టంగా తెలుసన్నారు. గాంధీని చంపిన గాడ్సేది బిజెపి ఆర్ఎస్ఎస్ కాదా అని ఆయన ఈ సందర్భంగా ప్రశ్నించారు. బీజేపిది హత్య రాజకీయల చరిత్ర అని ఆయన ఎద్దేవా చేశారు. దేశంలో హిందుత్వం పేరుతో అనగారిన వర్గాల ప్రజలను గుజరాత్ ,నాగాలాండ్,ఉత్తర ప్రదేశ్ ,రాష్ట్రాలలో మారణహెూమం చేసిన బీజేపీ ఈ దేశానికి ప్రమాదమని ఆయన అన్నారు. దేశం లో జరిగిన ఏ పోరాటంలో బీజేపీ పాత్ర లేకున్నా చరిత్రను వక్రీకరించడంలో బిజెపి నీచ రాజకీయలు చేస్తుందని అన్నారు. బండి సంజయ్ బహిరంగగా తన మాటలను వెనక్కి తీసుకోవాలని లేని పక్షంలో ప్రజలే తగిన బుద్ధి చెప్పుతారని ఆయన అన్నారు.

## మహాత్ముడి మార్గం అనుసరణీయం



**-కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్...**

**-కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతిపితకు ఘన నివాళి...**

**జనవరి30బీ హన్మకొండ జిల్లాబీపరకాల టౌన్‌బీ(మన వార్త ప్రతినిధి రమేష్)**

జాతిపిత మహాత్మా గాంధీ చేసిన అహింసా పోరాటం ఆదర్శనీయమని, ప్రపంచానికంతటికి చాటిన ఘనత మహాత్ముడుదని పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ అన్నారు. గురువారం రోజున పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశానుసారం పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతిపితకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతి సమగ్రత, ఐక్యతను నిలబెట్టేందుకు గాంధీ మార్గం ఆదర్శణీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, మాజీ ఎంపీపీ ఒంటెరు రామ్మూర్తి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిన్నాలగోనాథ్, చందుపట్ల రాఘవరెడ్డి, పసుల రమేష్, మార్క రఘుపతి గౌడ్, పబ్బ శ్రీనివాస్, లక్కం వసంత, ఉడుత అరుణ్, గొట్టి రమేష్ ,దుప్పటి రాజేష్, మార్క రజనీకాంత్, ఎండి అలీ, సూదమల్ల కిషోర్, ఎండి సాధిక్ పాషా, బొచ్చు జెమిని, అనిల్ ,సుధీర్ బాబు, కిషన్, బొచ్చు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ విగ్రహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే

**జహీరాబాద్, జనవరి 30 (మన వార్తా):** భారత స్వతంత్ర సమరయోధులు కరంచంద్ గాంధీ విగ్రహానికి జహీరాబాద్ ఎమ్మెల్యే కె మాణిక్ రావు నివాళులు అర్పించారు. గాంధీ 76 వ వర్ధంతి సందర్భంగా జహీరాబాద్ పురపాలక సంఘం ఆవరణలో ఉన్న గాంధీ విగ్రహానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే పూలమాల అర్పించారు. కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్, బిఆర్ఎస్ పార్టీ మాజి మార్కెట్ కమిటీ చైర్మన్లు గండప్ప, రామకృష్ణ రెడ్డి, మాజి ఆత్మ కమిటి చైర్మన్ విజయ్ కుమార్, మాజి మున్సిపల్ చైర్మన్ అల్లాడి నర్సింలు, జహీరాబాద్ ఝరాసంఘం, కోహీర్, మొగుడం పల్లి మండలాల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, వెంకటేశం, నర్సింలు, సంజీవ్ రెడ్డి, నాయకులు తంజీం, మచ్చెందర్, యాకూబ్, నామ రవికిరణ్, బండి మోహన్, అబ్దుల్లా, ముర్తుజా, తులసి దాస్, చంద్రయ్య, బరూర్ దత్తాత్రి, జుబెర్, అశోక్ రెడ్డి, మొహమ్మద్ అలి, నియోజకవర్గం గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

## కొండపోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణకు ఘన సన్మానం



**గజ్వేల్ జనవరి 30(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 18 వ వార్డులో తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళికి అభినందన సభ ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న కొండపోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్, ఆర్యవైశ్య మహాసభ పట్టణ ఉపాధ్యక్షుడు అయిత సత్యనారాయణకు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపిన మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ అయిత సత్యనారాయణ సేవలు అభినందనీయమని ఎక్కడ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసిన అందులో ముఖ్య పాత్ర పోషిస్తూ సేవలు అందిస్తూ మంచి పేరు పొందారు అని, కరోనా క్లిష్ట సమయంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించిన అయిత సత్యనారాయణ అభినందనీయుడు అని అన్నారు, ఈ కార్యక్రమంలో, సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్.సి సంతోష్,వాసు, టీ ఏం డీ లక్ష్మణ్,బిక్షపతి, వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ రాజమౌళికి ఘన సన్మానం



**గజ్వేల్ జనవరి 30(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 18వ వార్డు లో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో వార్డు ప్రజల ఆధ్వర్యంలో తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళికి ఘన సన్మానం చేశారు, ఈ సందర్భంగా వార్డు ప్రముఖులు మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ గా ఐదు సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా మా వార్డు ప్రజల ఆధ్వర్యంలో రాజమౌళికి ఘన సన్మానం చేయడం జరిగిందని మా వార్డు కౌన్సిలర్ గా ఎన్నికై వార్డ్ అభివృద్ధికి విశేష కృషిచేసిన రాజమౌళి సేవలు అభినందనీయమని ఒక ప్రభుత్వ ఉద్యోగిగా మంచి గుర్తింపు పొంది రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకొని, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ప్రజల మనసుల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ రాజమౌళి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు, అనంతరం మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ, 18 వ వార్డు ప్రజలకు రుణపడి ఉంటానని నాకు సేవ చేయడానికి అవకాశం ఇచ్చిన 18వ వార్డు ప్రజలకు పదవి ఉన్న లేకున్నా ఎల్లప్పుడూ ప్రజల సేవకే అంకితం అని నాకు అభినందన సభ ఏర్పాటు చేసిన 18 వ వార్డు ఆత్మీయులకు ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షుడు రాజారామ్,లయన్స్ క్లబ్ అధ్యక్షులు మల్లేశం, పి ఆర్ టి యు, రాష్ట్ర సహాయ అధ్యక్షులు రామకృష్ణ,పద్మశాలి సంగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసుదేవ్,వెంకటేశ్వర ఆలయ బాధ్యులు లక్ష్మణ్, వెంకటేశ్వర ఆలయ, నలంద విద్యాలయ బాధ్యులు నాగులు,వినాయక కమిటీ బాధ్యులు అత్తెల్లి రవి, విధ్యాకర్,సాయి మానస రవి, ఆశోక్, సంపత్,వార్డ్ మహిళా అధ్యక్షులు బాలమణి, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు మమతా, వార్డ్ యూత్ అధ్యక్షులు వెంకటేష్,సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సి సంతోష్, నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ, ఫ్రెండ్స్ ఫర్ యు అసోసియేషన్ సభ్యులు, ఆర్యవైశ్య నాయకులు, వార్డు ప్రముఖులు, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం కమిటీ సభ్యులు, వివిధ రంగాల్లో పేరు పొందిన 18 వ వార్డు సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ అడుగుజాడల్లోప్రతి ఒక్కరు నడవాలి బిజెపి పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్..



**వేములవాడ జనవరి 30 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

గాంధీజీ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని వేములవాడ బిజెపి పట్టణ అధ్యక్షుడు డాక్టర్ రాపల్లి శ్రీధర్ అన్నారు. గురువారం గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో బిజెపి నాయకులతో కలిసి గాంధీనగర్ లోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మహాత్మా గాంధీ సేవలు మరువలేనివని, అహింసా మార్గంలో స్వాతంత్రోద్యమాన్ని కొనసాగించిన మహనీయుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో బిజెపి సీనియర్ నాయకులు, డాక్టర్ రవీందర్,అడ్వకెట్ రేగుల రాజ్ కుమార్,బిల్లా కృష్ణ,మైలారం శ్రీను,రేణికింది అశోక్,బుర్ర మనీష్పగ్గ రాహుల్,, అన్నం నర్సయ్య మామిండ్ల లక్ష్మిన్ ,గొట్టం వెంకటేష్,,బూత్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.


## ఆలయాలకు రక్షణ కల్పించాలని విశ్వహిందూ పరిషత్తు నేతల డిమాండ్..



**వేములవాడ జనవరి 30 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో గుర్తుతెలియని ముస్లిం వ్యక్తి గుడి ముందు నమాజ్ చేసి పాదరక్షలతో ఆలయాన్ని అపవిత్రం చేసి అక్కడ ఉన్న అర్చకులపై మరియు సిబ్బందిపై హత్యాయత్నం చేసిన సదరు ముస్లిం వ్యక్తిపై హత్యాయత్నం కేసు కింద కేసు నమోదు చేయగలరని మరియు గత కొద్ది రోజులుగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో మరీ ముఖ్యంగా వేములవాడ పరిసర గ్రామాలలో హిందూ ఆలయాలలో హుండీ దొంగతనాలు, అన్యమత ప్రచారాలు తరచుగా జరుగుతూనే ఉన్నాయి వెంటనే ఆలయాలకు రక్షణ కల్పించాలని ఆలయంలో పనిచేసే అర్చకులకు మరియు సిబ్బందికి రక్షణ కల్పించాలని మరియు హిందువుల మనోభావాలను కాపాడాలని పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గడప కిషోర్ రావు, నాగుల రాములు గౌరిశెట్టి శ్రీనివాస్, కొక్కు గోపాలకృష్ణ, సంతోష్, వికాస్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 6 గ్యారంటీలతో పాటు 420హామీలను అమలు చేయాలని బి ఆర్ఎస్ పట్టణ పార్టి ఆధ్వర్యంలో గాంధి విగ్రహానికి వినతి పత్రం అందజేత



**-ప్రజాపాలన పేరుకే పరిమితమైంది బిఆర్ఎస్ సినియర్ నాయకులు నిమ్మశెట్టి విజయ్....**

**వేములవాడ జనవరి 30 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

వేములవాడ ప్రజాపాలన పేరుకే పరితమైందని, ఏ ఒక్కరికి సంక్షేమ పథకాలు అందడం లేదని బీఆర్ఎస్ నాయకులు నిమ్మశెట్టి విజయ్ అన్నారు, మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు వేములవాడ పట్టణంలోని గాంధీనగర్లో గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలు వెంటనే అమలు అమలు చేయాలని కాంగ్రెస్ పార్టి ఆబద్దాలతో అధికారంలోకి వచ్చి 420 రోజులైంది కానీ 4 పథకాలు కూడా అమలు కాలేదన్నారు అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఆమలు చేస్తామన్న ఆరు గ్యారెంటీలో ఏ ఒక్క గ్యారెంటి సంపూర్ణంగా అమలు చేయలేదని విజయ్ అన్నారు. అలాగే రైతులకు రైతు భరోసా 15000లు ఇస్తామని 120000లు ఇస్తామని చెప్పడమే కానీ కానీసం ఆ 6000లు కూడా ఇవ్వకుండా రైతులని ఇబ్బందికి గురి చేస్తున్నారని అన్నారు.మొన్నటికి మొన్న 4 గ్యారంటీల ఆమలు ఆనీ లిస్ట్ లో పేర్లు చెప్పి రేషన్ కార్డు,ఇందిరమ్మ ఇండ్లు,ఇందిరమ్మ ఆత్మియ భరోసా,రైతు భరోసా ఆంటూ ప్రజలను గారడి చేశారే తప్ప ఏక్కడ వాటిని ఆమలు చేయలేదన్నారు.దరఖాస్తుల పేరిటా ప్రజలను ఆశల పల్లకీలో ఉంచి ఎన్నికల్లో లబ్ది పొందాలని చూస్తున్నారనీ ఆన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఏ ఒక్క పథకం అమలు చేయకుండా,ప్రాజెక్ట్ లు కట్టకుండా ఈ 14 నెలల వ్యవధిలోనే ఓక లక్ష 40,000 కోట్ల అప్పు చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. కెసిఆర్ ఆనవాళ్లను లేకుండా చేస్తామని ముఖ్యమంత్రి చెపుతున్నారని ఆనవాళ్లు ఆంటే రైతు బంధు,రుణమాఫి,24 గంటల కరెంటు,దళితబంధు,బిసి బంధు కళ్యాణ లక్ష్మీ లాంటి పథకాలను ప్రజలకు ఆంధించకుండా చేసి రాక్షస ఆనందం పొందుతున్నారని ఆన్నారు.కాంగ్రెస్ పాలనను ప్రజలందరూ గమనిస్తున్నారని రానున్న రోజుల్లో గ్రామ ఫంచీయితి,ఏంపిటిసి,జెడిపిటిసి,మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటుతో బుద్ధి చెప్తారని అన్నారు.. ఈ కార్యక్రమంలో నాయకులు నరాల శేఖర్, గోలి మహేష్,జోగిని శంకర్,బత్తుల దేవరాజు,కొండ కనకయ్య,మిర్యాల సంతోష్,గజ్జెల రమేష్,సంతోష్ యాదవ్, సయ్యద్ ఉమర్, మంతె సందీప్, రవిచంద్ర, హరిష్, రాకేష్, సాయిక్రిష్ణ, దేవరాజ్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## గంజ్ హై స్కూల్ లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం....




**-విద్యార్థులు ఉపాధ్యాయులు అయిన శుభవేళ..**

**యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి / 30 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల గంజ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. రేణుక ఆధ్వర్యంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయుల సారధ్యంలో పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న 9వ తరగతి , 10 వ తరగతి విద్యార్థుల స్వపరిపాలన దినోత్సవాన్ని గురువారం రోజు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న 380 మంది విద్యార్థులలో సుమారు 50 మంది విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులుగా మరియు అధికారులుగా పాఠశాల గురువుల ఆదేశాల మేరకు వ్యవహరించడం జరిగింది. ఈ సందర్భంగా వివిధ తరగతులలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు విద్యను బోధించారు. అధికారులుగా వ్యవహరించిన విద్యార్థినీ విద్యార్థులు ప్రస్తుత ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న అసంపూర్తిగా నిలిచి ఉన్న పనులను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు. స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించిన తీరు చాలా బాగుందని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా ఎం. మనిషా తనకు అప్ప చెప్పిన బాధ్యతలను చక్కగా నిర్వర్తించగా పర్యవేక్షణ అధికారులు సిహెచ్ నాగేశ్వరి ఎంఈఓ , ఆర్జెడిగా జి. లక్ష్మీ ప్రసన్న , జిల్లా విద్యాధికారిగా పెంట హర్షమల్లిక వ్యవహరించిన తీరు అభినందనీయమన్నారు. జిల్లా కలెక్టర్ కూర అఖిల , అడిషనల్ కలెక్టర్గా ఊహిత అనే విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన తీరును పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు బహుమతి ప్రధానోత్సవాలు చేసి విద్యార్థులను అభినందించారు.

## ఎస్సీ వర్గీకరణ పోరాటానికి కదిలి రావాలి..



**-ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మంద రాజు...**

**ఇల్లంతకుంట జనవరి: 30 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**

ఫిబ్రవరి 7న, హైదరాబాద్ లో ఎస్సీ వర్గీకరణ అమలుకై,వెయ్యిగొంతులు లక్ష డప్పుల మహా ప్రదర్శన విజయవంతం చేయుటకు పద్మ శ్రీ అవార్డు గ్రహీత ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ వారి ఆదేశాల మేరకు,గురువారం రోజున ఇల్లంతకుంట మండలంలోని వెంకటాపూర్-తిప్పాపూర్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మంద రాజు మాదిగ ఆధ్వర్యంలో మాదిగల సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ.ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ వెంటనే అమలు చేయాలనీ డిమాండ్ చేస్తూ.ఫిబ్రవరి 07 న హైదరాబాద్ లో నిర్వహిస్తున్న వెయ్యి గొంతులు లక్ష డప్పుల మహా ప్రదర్శన కు ప్రతి మాదిగ బిడ్డ,మేధావులు,తాజా మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు,సంకన డప్పు వేసుకొని పెద్ద ఎత్తున తరలి రావడానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వెంకటాపూర్,తిప్పాపూర్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ అధ్యక్ష,కార్యదర్శులను,కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు పట్నం మహేందర్ మాదిగ గ్రామ పెద్దలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలను పనుల్లో పెట్టుకుంటే కేసులు నమోదు చేస్తాం




**కల్వకుర్తి జనవరి 30 మన వార్త ప్రతినిధి**

అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ మహిందర్ రావు కల్వకుర్తి పట్టణంలో మైనర్ పిల్లలను పనుల్లో పెట్టుకుంటే కేసులు నమోదు చేస్తామని.అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ మహిందర్ రావుఅన్నారు. కల్వకుర్తి పట్టణంలో ఇద్దరు పిల్లల విముక్తి కల్పించి యజమానులకు ఫైన్ విధించినట్లుతెలిపారు.కల్వకుర్తి పట్టణంలో నీ బస్టాండ్ దగ్గర వీణా ఫుట్ వేర్ లో( 15) సం,, బాలుడు పాఠశాలకు వెళ్ళకుంట షాప్ లో పనుల్లో కుదిరాడు.అదే విధంగా విజ్ మార్కెట్ లో చౌరస్తా లో రవి శిల్క్ రెడ్మెట్ డ్రసస్ షాప్ లో ( 17) సం,, బాలిక షాప్ లో పనుల్లో ఉన్నది.గమనించిన ఆపరేషన్ స్మైల్ టీమ్ బృందం వారిని విముక్తి కల్పించి నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రము లో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పచ్చి కౌసిలింగ్ ఇవ్వడం జరిగింది.ఆనంతరం కల్వకుర్తి షాప్ ల యజమానుల కు సి ఐ నాగార్జున అధ్వర్యంలో కోసిలింగ్ నిర్వహించడం జరిగింది.18 సం,, లోపు పిల్లల ను పనుల్లో పెట్టుకుంటే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.ఆనంతరం యజమానుల పై కేసు నమోదు చేసి ఫైన్ విధించినట్లు లేబర్ ఆఫీసర్ మహేందర్ రావు తెలిపారు. ఈ కార్య క్రమంలో ఆపరేషన్ స్మైల్ టీమ్ ఎస్ ఐ కృష్ణయ్య. ఏ ఎస్ ఐ వెంకటయ్య. మహిళ హెడ్ కానిస్టేబుల్ పద్మావతీ. రామకృష్ణ పి సీ. మహిళ కానిస్టేబులు జాన్సీ. అసిస్టంట్ లేబర్ ఆఫీసర్ మహేందర్ రావు. కోనేరు సంస్థ ఏరియా కో ఆర్డినేటర్ ఎం శ్రీనివాస్ యాదవ్. తది తరులు పాల్గొన్నారు.

## బిసి సంఘాల కమిటీలను ఏర్పాటు చేయండి



**- పోలాస నరేందర్....**

**వేములవాడ జనవరి 30 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**

రాజన్న సిరిసిల్లా జిల్లాలో పూర్తి స్థాయిలో బీసీ సాధికారిత సంఘం కమిటీలను ఏర్పాటు చేసుకొనుటకై గౌరవ బీసీ నేతలకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారత సంఘం కన్వీనర్ విజ్ఞప్తి.రాజన్న సిరిసిల్లా జిల్లా బీసీ సాధికారిత సంఘం నేతలను ,గౌరవ సభ్యులను కోరినది ఏమనగా,ఇప్పటి వరకు బీసీ సాధికారిత సంఘం పక్షాన జిల్లా బీసీ సాధికారిత సంఘం మేన్ కమిటీ, పట్టణ కమిటీ, పట్టణ యువత కమిటీ, జిల్లా యువత కమిటీల తో పాటుగా, పట్టణ మహిళ కమిటీ,జిల్లా మహిళ కమిటీలను ప్రకటించుకోవడం జరిగిందని తెలిపారు.పట్టణ వార్డ్ కమిటీలను, జిల్లాలోని అన్ని మండలాలలో మండల ప్రధాన కమిటీలను, మండల అనుబంధ కమిటీలను ,అంతే కాకుండా గ్రామ స్థాయి కమిటీలను వేసుకోవాల్సి ఉందని తెలిపారు.జిల్లాలో అన్ని బీసీ సంఘాల కమిటీలను ఏర్పాటు చేసుకొని ,త్వరలో ప్రతినిధుల సదస్సును ఏర్పాటు చేసుకోవాల్సి ఉన్నందున ,త్వరగా కమిటీలను ఏర్పాటు చేయగలరని గౌరవ బీసీ సాధికారిత సంఘం జిల్లా, పట్టణ మేన్ కార్యవర్గాన్ని,జిల్లా మహిళ,పట్టణ మహిళ కార్యవర్గాన్ని మరియు పట్టణ యువత, జిల్లా యువత కార్యవర్గాన్ని కోరారు.

### అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న టీపీసీసీ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ మరియు

## నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



**నిజాంపేట్, జనవరి 30 (మన వార్త ప్రతినిధి రాజు)**

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్ సాయి బాబా ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి గురువారం రోజున నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి ఈరోజు ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా పాల్గొన్న టీపీసీసీ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ మరియు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి . ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు శ్రవణ్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుదీర్ రెడ్డి, అరవింద్ నాయుడు, రాములు నాయక్, ఇంద్రజిత్, సల్మాన్ రాజ్, రంగయ్య, మల్లికార్జున్, రవీందర్, తులసి దాస్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా గాంధీజీ వర్ధంతి....



**వేములవాడ జనవరి 30 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

హైదరాబాద్ లో సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఆధ్వర్యంలో గురువారం మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్ లోని వనస్థలిపురం లో గల మహాత్మా గాంధీ విగ్రహానికి సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ మరియు రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్.చంటి ముదిరాజ్ మాట్లాడుతూ జాతిపితగా మహాత్మా గాంధీ చూపించిన అహింసా మార్గంలో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని అన్నారు. దేశాభివృద్ధిలో మహాత్మా గాంధీ సూచనలను అనుసరిస్తూ యువత అడుగులు వేయాలని అన్నారు.సమాచార హక్కు చట్టం సాధన కమిటీ అన్నివేళలా ప్రజలకు సేవ చేసేందుకు ముందుంటుందని డాక్టర్.చంటి ముదిరాజ్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం గౌడ్, రాష్ట్ర మహిళా కార్యనిర్వాహక అధ్యక్షురాలు జి.ప్రియా రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తుల మహేష్ గౌడ్, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అంతటి అజయ్ కుమార్, రంగారెడ్డి జిల్లా సంయుక్త కార్యదర్శి దీపక్ కులకర్ణి తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ దేవాలయానికి 150 బస్తాల సిమెంట్ విరాళాలుఇచ్చినమనసున్నమహారాజులు



**జనవరి 30 మనవార్త ప్రతినిధి**

రాధాకృష్ణచారిటబుల్ ట్రస్ట్. ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ కడ్తాల్ మండలంలోని గానుగుమర్ల తండా గ్రామపంచాయతీ పరిధిలోని కానుగుబాయ్ తండాలో హనుమాన్ దేవాలయానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 50 బస్తాలు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ వెంకటేష్ 50 బస్తాలు, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ 50 బస్తాలు సిమెంట్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, జర్పుల దశరథ్ నాయక్ మాట్లాడుతూ..కడ్తాల్ మండలంలో నీ రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని బడుగు బలహీన వర్గాలను ఆదుకోవడంతోపాటు నలుగురికి ఉపయోగపడే గుడులు బడులకు కూడా తమ ట్రస్టు ద్వారా తోచిన సాయం అందిస్తున్నామని తెలిపారు. తమకు తోడుగా మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ కూడా చేదోడువాదోడుగా తన వంతు సాయాన్ని చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలోమాజీ ఎంపీపీ సువాలి పంతు మాజీ ఎంపిటిసి గోపాల్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ నాయకులు పాండు శంకర్ రాజు భీమన్ మహేష్ కుమార్ నవీన్ లక్ష్మణ్ టీక్ లాల్ చందర్ మహేందర్ బాలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళాలో పాల్గొన్న ప్రభుత్వ విప్....

**-ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య...**




**యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి / 30 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం రోజు ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య హాజరయ్యారు. కార్యక్రమంలో ముందుగా మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య మాట్లాడుతూ ప్రపంచంలో అన్ని దేశాలకెల్లా ఎక్కువ మంది యువత భారత దేశంలో ఉన్నారని అన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఒక ఏడాదిలోనే 55 వేల ప్రభుత్వ ఉద్యోగాలను ఇచ్చింది. నేడు మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 15 కంపెనీల ప్రతి నిధులు ఈ జాబ్ మేళాలో పాల్గొనడం చాలా సంతోశమన్నారు. మీ అందరికీ ప్రభుత్వం నుండి అన్ని సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ముఖ్యంగా ఆలేరు డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వారి కళాశాల గురించి తెలిపిన సమస్యలలో ప్రధానంగా బస్సు సౌకర్యం.. అందుకోసం ప్రభుత్వ విప్ అధికారులతో మాట్లాడి ఏర్పాటు చేస్తామని , అదేవిధంగా ఆరో ప్లాంట్ అతి త్వరలో ఏర్పాటు చేస్తామని విప్ వాడే శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు , ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### బిజెపి జిల్లా అధికార ప్రతినిధి ఉగిలే సుధాకర్ ఆధ్వర్యంలో కేంద్రమంత్రి బండి సంజయ్ చిత్రపటానికి పాలాభిషేకం



**కరీంనగర్ జనవరి 30 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

బిజెపి జిల్లా అధికార ప్రతినిధి ఉగిలే సుధాకర్ ఆధ్వర్యంలో గురువారం కరీంనగర్ స్థానిక 40 వ డివిజన్ లో డి మార్ట్ సమీపంలో , బిజెపి కార్యకర్తలతో కలసి ఎంపీ కేంద్ర హోం మంత్రి సంజయ్ కుమార్ చిత్రపటానికి పాలాభిషేకం చేసారు . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉగిలే సుధాకర్ పటేల్ మాట్లాడుతూ, పద్మశ్రీ అవార్డుల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కౌంటర్ ఇస్తూ గద్దర్ ను అభిమానిస్తాం కానీ ఆయన భావజాలాన్ని మాత్రమే వ్యతిరేకిస్తాం అని అన్నారు.దీనికి కాంగ్రెస్ శ్రేణులు సంజయ్ కుమార్ వాక్యాలను వక్రీకరించి తప్పుడు ప్రచారం చేశారు. కొన్ని చోట్ల సంజయ్ కుమార్ దిష్టిబొమ్మలను దగ్ధం చేసి ఆయన పై వ్యక్తిగత దూషణలకు పాల్పడ్డారు. ఈ చర్యలను మేము ఖండిస్తూ, కాంగ్రెస్ గుండాలు ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని,మా నాయకుడిపై వ్యక్తిగత దూషణలకు దిగితే చూస్తూ ఊరుకోం తగిన విధంగా బుద్ధి చెబుతామని ,మీకు చిత్తశుద్ధి ఉంటే అభివృద్ధిపై మాట్లాడాలి మీ ప్రభుత్వం ఈ 14 నెలల కాలంలో తెలంగాణ ప్రజలకు ఏం చేసిందో వివరించండి.ఒక్క మంచి పని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చేయలేదు. మీకు దమ్ముంటే మాతో బహిరంగ చర్చకు రావాలి అని సవాల్ విసరడం జరిగిందన్నారు.మరొక మారు బండి సంజయ్ కుమార్ ని విమర్శించిన దిష్టిబొమ్మలను తగలబెట్టిన కాంగ్రెస్ నాయకులను రోడ్లమీద తిరగనివ్వం జాగ్రత్త అని హెచ్చరించడం జరిగిందని తెలిపారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ...



**ఇల్లంతకుంట జనవరి: 30 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**
ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామానికి చెందిన బాధితురాలికి మంజూరైన సీఎంఆర్ చెక్కును గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొల్లం శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం రోజున జంగాపల్లి లావణ్య కు 34 వేల రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాఘవరెడ్డికి గ్రామ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ మచ్చ రాజేశం మాజీ సర్పంచ్ మండల ఫోరం అధ్యక్షుడు చల్ల నారాయణ,మాజీ సర్పంచ్ చొప్పరి అశోక్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిట్టి వెంకటరామ్ రెడ్డి,బదుగు లింగం,మచ్చ దాస్,చొప్పరి ఎల్లయ్య,ఉమ్మడి అంజయ్య,గరిగే లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ విగ్రహానికి ఘన నివాళి..




**– మహాత్ముని సేవలు మరువలేని..**
**– వాసవి క్లబ్ అధ్యక్షులు అయితు రమేష్..**
**జమ్మికుంట, జనవరి30( మన వార్త ప్రతినిధి):**
మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా జమ్మికుంట వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక గాంధీ చౌరస్తాలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పాలాభిషేకం చేశారు .అనంతరం గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రి లో రోగులకు అరటి పండ్లు మరియు బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ అధ్యక్షులు అయితు రమేష్ మాట్లాడుతూ స్వతంత్ర పోరాటంలో మహాత్ముని సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు వి ఎన్ కేసీజీఫ్ అయితు రమేష్,ప్రధాన కార్యదర్శి వి ఎన్ కేసీజీఫ్ గుడివాడ వెంకట,సతీష్ కోశాధికారి వి ఎన్ కేసీజీఫ్ రేణికుంట రాజు, జిల్లా బాధ్యులు వి ఎన్ కేసీజీఫ్ వ్యాంసాని రమేష్ వి ఎన్ కేసీజీఫ్ గందే ప్రవీణ్ రావికంటి నీలకంఠం వి ఎన్ కేసీజీఫ్ అయిత సుధాకర్, వాసవి క్లబ్ సభ్యులు వి ఎన్ ఎలిమెల్ల రాజేంద్రప్రసాద్ వి ఎన్ కే ఆర్ వి నర్సయ్య,వి ఎన్ శ్యామ్ కిషోర్, వి ఎన్ భూపతి సంతోష్, వి ఎన్ కాస%శీ% నగేష్, వి ఎన్ చిదురల శ్రీనివాస్ మరియు వాసవి క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.గవర్నర్ దత్తత తీసుకున్న కొండపర్తిని సందర్శించారు. సంబంధిత అధికారులకు సూచనలు చూపించారు. ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ ఈ ఈ వీరభద్రం, ఆయా శాఖల సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ సన్మానోత్సవం



**వెంకటాపురం జనవరి 30 మనవార్త**
వెంకటాపురం మండలంలోని వెంగళరావుపేట గ్రామంలో జిసిసి జూనియర్ అసిస్టెంట్ ఏటూర్ నాగారం గ్రామానికి చెందిన రావుల ఉపేందర్ 61 వ సంవత్సరం నాటికి పదవి విరమణ సందర్భంగా వారి యొక్క సతీమణి హైమ దంపతులకు వెంగళరావుపేట జిసిసి స్టోర్ దగ్గర గ్రామ గ్రామస్తులు ఘనంగా సన్మానం చేశారు. ఇందులో భాగంగా బిజెపి మండల ప్రధాన కార్యదర్శి సాధన పల్లి విజయ్ కుమార్,టిఆర్ఎస్ పార్టీ సభ్యులు సాధనపల్లి చిట్టిబాబు,మాజీ సర్పంచ్ సూరిబాబు,ఉప సర్పంచ్ రవి, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు సాధన పల్లి శ్రీను పంచాయతీ సెక్రటరీ రాజు,జి సిసి మెజరర్ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## చెబర్తి లో మహాత్మా గాంధీకి ఘన నివాళి



**-మహాత్మా గాంధీ చిరస్మరణీయుడు ౦ రాందాస్ గౌడ్..**
**గజ్వేల్ జనవరి 30(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
మహాత్మా గాంధీ చిరస్మరణీయుడు అని వంటి మామిడి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బబ్బురి రాందాస్ గౌడ్ అన్నారు జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం చేబర్తి గ్రామంలో గ్రామపంచాయతీ తాజా మాజీ పాలకవర్గం, సారధి ఫౌండేషన్ చైర్మన్ గుడాల శేఖర్ గుప్త ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వంటి మామిడి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ రాందాస్ గౌడ్,తాజా మాజీ సర్పంచ్ అశోక్,తాజా మాజీ ఉప సర్పంచ్ స్వామి, ఎమ్మార్ పీస్ రాష్ట్ర నాయకుడు జాలని యాదగిరి, సిద్దిపేట జిల్లా స్వేరోస్ నెట్వర్క్ అధ్యక్షులు చిన్ని కృష్ణ మర్కుక్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ర్యాకం యాదగిరి, మాట్లాడుతూ భారత దేశానికి శాంతి యుత మార్గంగా స్వాతంత్రం రావడానికి ముఖ్య భూమిక పోషించిన మహాత్మా గాంధీ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ సిద్దేశ్వర్, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం నర్సింలు సార్, మాజీ కో అప్షన్ సభ్యుడు నయిం షరీఫ్,మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ బబ్బురి రాములు గౌడ్, మాజీ ఫ్యాక్స్ డైరెక్టర్ సంజీవ్, గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గ్యార మల్లేశం,జయరాం, తోట బాలకృష్ణ, గంధమల్ల తిరుపతి, తోట ఆంజనేయులు,సత్యం,నరేష్, విద్యార్థినీ విద్యార్థులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన గ్రామాలలో మెరుగైన వైద్య సేవలు అందించడానికి కృషి చేస్తాం



**-సమస్యలను పరిష్కరిస్తా,వన దేవతలను సందర్శించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్...**
**ఏటూరునాగారం జనవరి 30 మనవార్త**
దట్టమైన అటవీ ప్రాంతాల్లోని గిరిజన గ్రామాలలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పూర్తి చేస్తామని, మెరుగైన వైద్య సేవలు అందించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. గురువారం జిల్లాలోని దట్టమైన అటవీ ప్రాంతాలలో గల ఐలాపూర్, కొండాయి, మల్యాల, దొడ్ల గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించి ఆయా గ్రామాల్లోని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొండాయి గ్రామంలో సమ్మక్క సారక్క వనదేవతలను కలెక్టర్ దర్శించుకున్నారు. అమ్మవార్ల పూజారి కాక వెంకటేశ్వర్లు గిరిజన సాంప్రదాయ ప్రకారం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో కలెక్టర్ మాట్లాడుతూ గిరిజన గ్రామాల ప్రజలకు సత్వర వైద్య సేవలు అందించడానికి వైద్య శిబిరాలు నిర్వహించడమే కాకుండా ప్రత్యేక అంబులెన్స్ 24 గంటలు అందుబాటులో ఉంచుతామని తెలిపారు. సత్వర వైద్య సేవలను అందించడానికి స్థానికంగా ఉండే వారితో విధులను నిర్వహిస్తామని, గ్రామాలలో చిన్న చిన్న సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, అన్ని సమస్యలు ఒకేసారి పరిష్కరించడానికి సాధ్యపడదని అన్నారు. ఏజెన్సీ గ్రామాలలో రోడ్ల సమస్యను పరిష్కరించడానికి కొన్ని సమస్యలు ఉన్నప్పటికీ రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేస్తామని, ఈ నెల 12 నుండి కొండాయి గ్రామంలో జరిగే మినీ మేడారం జాతర సందర్భంగా ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేస్తామని వివరించారు. గ్రామాలలోని సమస్యలను ప్రజలు సమిష్టిగా పెట్టించుకుని ఆయా సమస్యల పరిష్కారం కోసం కలసికట్టుగా ఉండాలని సూచించారు. అటవీ ప్రాంతాల్లోని గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తనకు తెలుసునని, ఆయా సమస్యలను పరిష్కరించడం కోసమే గ్రామాలలో పర్యటించడం జరుగుతుందని వివరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులను మధ్యాహ్నం భోజనం అందిస్తున్న దానిపై అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పిల్లలకు పౌష్టికాహారం అందజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదివి వారి తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం కొండపర్తి సందర్శన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.గవర్నర్ దత్తత తీసుకున్న కొండపర్తిని సందర్శించారు. సంబంధిత అధికారులకు సూచనలు చూపించారు. ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ ఈ ఈ వీరభద్రం, ఆయా శాఖల సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య అమరవీరులకు ఘన నివాళి....



**-పాల్గొన్న వివిధ శాఖల జిల్లా అధికారులు..**
**యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి / 30 / మన వార్త జిల్లా ప్రతినిధి**
దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన త్యాగ ధనులను స్మరించుకుంటూ జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం రోజు జిల్లా సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. అన్ని శాఖల అధికారులు , ఉద్యోగులు పాల్గొని స్వాతంత్రోద్యమ అమరులకు శ్రద్ధాంజలి ఘటించారు. అమరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్తామనే సంకల్పాన్ని చాటుతూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ.ఓ జగన్మోహన్ ప్రసాద్ , వివిధ శాఖల జిల్లా అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## శ్రీవేదాద్రి లక్ష్మీ నరసింహ స్వామిసహాయసహకారాలు అందిస్తా



**జనవరి 30 మన వార్తా ప్రతినిధి**
తలకొండపల్లికాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డొకురి ప్రభాకర్ రెడ్డి రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం వెల్జాల్ లో ఫిబ్రవరి 7, 8, 9, తేదీలలో జరిగే శ్రీ శ్రీ శ్రీ వేదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఏ భగవాన్ రెడ్డి, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘురాములు,మాజీ ఎంపీటీసీ జోగు రమేష్, మరియు నాయకులకు ఆహ్వాన పత్రిక అందజేసిన ఆలయ ధర్మకర్త జి శ్రీనివాస్ మూర్తిలి ఈ కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి, నాయకులు, బి నర్సింహులు, ఎం.ఏ.అజీజ్, జి, జనార్ధన్ రెడ్డి బి. యాదగిరి, సభావాత్ రాజేందర్ నాయక్, నుకం శేఖర్, తుమ్మ నరసింహ,తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు సహాయం..



**జమ్మికుంట, జనవరి 30( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన మృతుల కుటుంబాలకు పీ ఎం కె ఫౌండేషన్ నిర్వాహకులు బియ్యం నగదు అందజేశారు. జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామానికి చెందిన పుల్లూరి ఓదెలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబానికి గురువారం పిఎంకె ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్ గౌడ్ ఆదేశాల మేరకు పుల్లూరి ఓదెలు కుటుంబానికి 50 కిలోల బియ్యం 2500 నగదు ను అందించారు. అదేవిధంగా గ్రామానికి చెందిన పింగిలి శ్రీకాంత్ కూతురు లక్కీ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పిఎంకె ఫౌండేషన్ నిర్వాహకులు పల్లె రవి గౌడ్ ,గండి రంజిత్ కుమార్ గౌడ్ ,గిరవేన రాజయ్య, యాదవ్ గిరవేన బిక్షపతి యాదవ్, బండారి శ్రీనివాస్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ వర్ధంతి



**హనుమకొండ జిల్లా జనవరి 30(మనవార్త ప్రతినిధి):**
గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 5 వ డివిజన్ లోని హనుమాన్ నగర్ ఫేజ్ 1 కాలనీ లో స్వాతంత్ర్య సమరయోధుడు జాతి పిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయలేక ఆరు గ్యారంటీల పేరు తో కాల యాపన చేస్తూ డైవర్షన్ రాజకీయాలకు తెరలేపి తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వానికి బుద్ధి రావాలని మహాత్మా గాంధీ చిత్రపటం వద్ద మౌనం పాటించి నిరసన తెలిపినట్లు బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకుడు వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మొట్ల మనోహర్, శ్రీనివాస్, సంతోష్, రాజ్ కుమార్, వెంకటేష్, రవి కిరణ్, శ్రీకాంత్, సుభాష్, జగన్, వంశి, తదితరులు పాల్గొన్నారు.

# యాంటీ లెప్రసి డే....



**వాజేడు జనవరి 30 మనవార్త**
మహాత్మా గాంధీజీ వర్ధంతి సందర్బంగా యాంటీ లెప్రసి డే జరుపుకున్నారు. వాజేడు మండల ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులు డాక్టర్ మహేందర్,డాక్టర్ మధుకర్ ల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించ బడినది. గ్రామ వీధులలో లెప్రసి ర్యాలీ నిర్వహించి,హనుమాన్ జంక్షన్ లో మానవహారం తో ప్రజలకు అవగాహన కలిగించారు. 30 జనవరి 2025 నుండి 13 ఫిబ్రవరి 2025 వరకు పక్షోత్సవాలు,స్పర్శ్ లెప్రసి అవగాహన సదస్సులు అన్ని గ్రామాల లో నిర్వహించి కుష్టు వ్యాధి పై అవగాహన కల్పించ వలెను అని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మండల తహశీల్దార్ శ్రీ శ్రీనివాస్, ఎంపిడిఓ విజయ,సూపరింటెండెంట్,ఎంఈఓ వెంకటేశ్వర రావు, డీపీఎంఓ సత్య నారాయణ,హెల్త్ సూపర్ వైజర్ లు శ్రీ కోటి రెడ్డి, వెంకట రమణ, వైద్య సిబ్బంది,ఆశాలు పాల్గొన్నారు. కుష్టు వ్యాధి ప్రాధమిక లక్షణాలైన స్పర్శ లేని రాగి రంగు,గోధుమ రంగు మచ్చలు ఉన్న వారిని ఆశా కార్యకర్తలు గుర్తించి వైద్యాధికారి గారి ద్వారా నిర్ధారణ చేసి చికిత్స చేయవలనని వ్యాధి ప్రాధమిక దశలో గుర్తిస్తే అంగ వైకల్యం కలగకుండా నివారించ వచ్చుని,వ్యాధి పట్ల అవగాహన కలిగించి, అపోహలు తొలగించాలని వైద్యాధికారి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం నాగేంద్ర కుమారి, లలిత కుమారి, అనూష, హెల్త్ అసిస్టెంట్ చిన్న వెంకటేశ్వర్లు,శేఖర్, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాటి చెట్టు మీద నుంచి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు



**జమ్మికుంట, జనవరి 30( మన వార్త ప్రతినిధి):**
తాడిచెట్టు పైనుంచి ప్రమాదవశాత్తు తాడిచెట్టు పైనుంచి కిందపడి గీత కర్మికునికి తీవ్ర గాయాలు అయ్యాయి. జమ్మికుంట మండలం వావిలాల గ్రామానికి చెందిన వీరగోని రాములు గౌడ్ ( 55 ) అనే గీతా కార్మికుడు గురువారం ప్రమాదవశాత్తు తాడిచెట్టు పైనుంచి కిందపడి తీవ్ర గాయాలు కాగా గమనించిన చుట్టుపక్కల వారు వెంటనే జమ్మికుంట లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. వెన్నెముకకు చేతులు, కాళ్లకు, తీవ్ర గాయాలయ్యాయి. ప్రభుత్వం ఆర్థిక సాయం ప్రకటించి,మెరుగైన వైద్య సహాయం అందించాలని కుటుంబ సభ్యులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

## బీఆర్ఎస్‌లోకి పలువురి చేరికలు



**హనుమకొండ జిల్లా జనవరి 30(మనవార్త ప్రతినిధి):** వర్ధన్నపేట నియోజకవర్గం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ ఏనుమాముల గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు భారత రాష్ట్ర సమితి పార్టీలో గురువారం చేరారు. వారికి మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాగా మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి, నన్నపునేని నరేందర్ సమక్షంలో చేరికల కార్యక్రమాన్ని నిర్వహించారు. కాగా బీజేపీ నుంచి పత్రి సుభాష్, రాపర్తి శ్రీనివాస్, కోరుట్ల శ్రీనివాస్, పస్త కుమార్, తోట శ్రీధర్, రమేష్, రంజిత్, వీరన్న బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో నాయకులు ఎల్లావుల కుమార్ యాదవ్, స్థానిక నాయకులు కేతిరి రాజశేఖర్, పత్రి రాజశేఖర్, పస్తం యాదగిరి, జోరిక రమేష్, నేరెళ్ల రాజు, వీర భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రావణా నక్షత్రం సందర్భంగా స్వర్ణగిరిలో గిరి ప్రదక్షణ....



**యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి / 30 / మన వార్త జిల్లా ప్రతినిధి**
యాదాద్రి తిరుమల శ్రీ స్వర్ణగిరి దివ్యా క్షేత్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకొని గురువారం రోజు ఉదయం ఆలయ ప్రధాన ద్వారా అనంతరం స్వామివారి పాదాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వామివారి శ్రవణా నక్షత్రం సందర్భంగా సుమారు 100 మంది భక్తులు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నామాలను పటిస్తూ గిరి ప్రదక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. గిరి ప్రదక్షిణ అనంతరం ప్రత్యేక క్యూ లైన్ ల ద్వారా భక్తులకు స్వామివారి దర్శన భాగ్యాన్ని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణాల ఆదేశాల మేరకు ఆలయ సిబ్బంది కల్పించారు. గిరి ప్రదక్షణలో పాల్గొనుచున్న భక్తుల కు ఎలాంటి ఆసౌకర్యాలు కలగకుండా మంచినీటి సదుపాయంతో పాటు మజ్జిగ ను ఆలయ సిబ్బంది పంపిణీ చేశారు.

## వాసవి వనిత క్లబ్ అధ్వర్యంలో గాంధీ వర్ధంతి వేడుకలు..




**జమ్మికుంట, జనవరి 30( మన వార్త ప్రతినిధి):**
గాంధీ వర్ధంతి సందర్భంగా వాసవి వనిత క్లబ్ అధ్వర్యంలో జమ్మికుంట గాంధీ చౌరస్తాలో ని మహాత్మా గాంధీ విగ్రహానికి పాలాభిషేకం చేసి,పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అహింస, సత్యాగ్రహలే ఆయుధాలుగా అఖండ భారతావనికి స్వేచ్ఛ,స్వాతంత్ర్యాలు ప్రసాదించిన మహానాయకుడు,సమస్త విశ్వానికి శాంతి సందేశం ప్రబోధించిన మహా నాయకుడు జాతిపిత మహాత్మా గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వాసవి వనిత క్లబ్ అధ్యక్షులు, కార్యదర్శి ట్రెజరీ, వాసవి వనిత క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సన్నాహక రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న కుల, ప్రజా సంఘాలు



**-పార్టీలకతీతంగా మద్దతు తెలిపిన పార్టీ శ్రేణులు..**

**హసన్ పర్తి జనవరి 30(మనవార్త ప్రతినిధి):** హన్మకొండ జిల్లా హసన్ పర్తి కేంద్రంలోని బాలాజీ గార్డెన్ లో జరిగిన ఎస్సీల ఏ బి సి డి వర్గీకరణ అమలు కై హైదరాబాద్ లో జరుగు వేల గొంతులు లక్ష డప్పుల ప్రదర్శన సభకు మద్దతుగా పలు కుల, ప్రజా సంఘాలు పార్టీల కతీతంగా మద్దతు తెలిపాయి. ఈ రాష్ట్ర ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకొొచ్చి సుప్రీంకోర్టు ఇచ్చిన జడ్జిమెంట్ అమలు చేయడానికి ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి మద్దతు తెలుపుతూ ఈ సమావేశానికి ముఖ్య అధ్యక్షత వహించిన పుట్ట రవి మాదిగ ఆధ్వర్యంలో బిజెపి పార్టీ 66 వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ మరియు వరంగల్ జిల్లా సాంస్కృతిక విభాగం ఇన్చార్జి మిట్టపల్లి సురేందర్ మాదిగ 66 వ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పావుశెట్టి శ్రీధర్, మాట్లాడుతూ వేల గొంతులు - లక్షల డప్పుల సన్నాహక మహా ప్రదర్శనకు ప్రతి గ్రామం నుండి పెద్ద ఎత్తున తరలివచ్చి వేలాది డప్పుల తో విజయవంతం చేయలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మిట్టపల్లి సురేందర్ మాదిగ మాట్లాడుతూ " ఎస్సీల లో ఉమ్మడి రిజర్వేషన్ విధానం అమలు కావడం వల్ల ఒక్క మాల కులం మాత్రమే అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని కానీ ఎస్సీ వర్గీకరణ అమలు జరిగితే ఎస్సీల లో 59 కులాలు అభివృద్ధి చెందుతారని అన్నారు. అందరికీ న్యాయం జరగడాన్ని ఓర్చుకోలేని స్వార్థ పరులైన మాలలు ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తున్నారని అన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలు కాకుండా జరుగుతున్న ఈ ఘోరమైన కుట్రలను ఎదుర్కోవడం కోసమే ఫిబ్రవరి 7 న హైదరాబాద్ లో వేల గొంతులు లక్షల డప్పుల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. దీనిని జయప్రదం చేయడం కోసమే వేలాది డప్పులతో సన్నాహక మహా ప్రదర్శన నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంఆర్పిఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ అలాగే గౌరవ అతిథులుగా ఎస్టీ, బీసీ, ఓసి, ఎస్సీ కుల సంఘాల నేతలు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి గ్రామం నుండి తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు షకీలా రాజేశ్వరరావు, బీసీ జేఏసీ చైర్మన్ హనుమన్ల విద్యాసాగర్, బీసీ నాయకులు గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోనగాని యాదగిరి గౌడ్, బి సి హనుమకొండ జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, ఆల్ యూనివర్సిటీ ఎంప్లాయిస్ జాతీయ ఉపాధ్యక్షులు పుల్ల శ్రీనివాస్ మాదిగ, బొడ్డు దయాకర్ మాదిగ, పుట్ట బిక్షపతి మాదిగ, ఆరేపల్లి పవన్ మాదిగ, రాజారపు బిక్షపతి మాదిగ, రేణిగుంట్ల దుర్గాప్రసాద్ మాదిగ, మేకల రమేష్ మాదిగ, సందెల రాజు మాదిగ, కోడెపాక శ్రీకాంత్ మాదిగ, బోడ యుగంధర్ మాదిగ, టిఆర్ఎస్ నాయకులు,బిజెపి నాయకులు,అన్ని కులాల నాయకులు పాల్గొన్నారు.

## యాదాద్రీశుని సేవలో దేవాదాయ శాఖ కమీషనర్ ఎన్.శ్రీధర్..



**-పవిత్ర నదీ జలాల సేకరణకు యాదాద్రి అర్చకులు..**
**-జెండా ఊపి ప్రారంభించిన దేవాదాయ శాఖ కమిషనర్ జిల్లా కలెక్టర్...**
**యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి / 30 / మన వార్త జిల్లా ప్రతినిధి**
రాష్ట్ర దేవాదాయ శాఖ కమీషనర్ ఎన్. శ్రీధర్ ఐఏఎస్ గురువారం రోజు యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారిని కుటుంబ సమేతంగా దేవస్థానానికి విచ్చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం స్వామివారి వేద ఆశీర్వచనం మండపంలో ప్రత్యేక ఆశీర్వచనం చేసిన అనంతరం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు యాదగిరిగుట్ట ఆలయ కార్యనిర్వాహణాధికారి భాస్కరరావు సమక్షంలో తేది 19.02.2025 నుండి తేది 23.02.2025 వరకు నిర్వహించబడు మహా కుంభ సంప్రోక్షణ ఉత్సవాల ఏర్పాట్ల పవిత్ర నదుల జలాల నిమిత్తం జిల్లా అధికారులు , దేవస్థాన ప్రధానఅర్చకులు , ఆలయ అధికారులచే దేవస్థాన కార్యాలయం నందు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తేది 23.02.2025 మహాకుంభ సంప్రోక్షణ కార్యక్రమ నిర్వహణకు సంబందించి చేపట్టవలసిన చర్యలు , ఆహ్వానం మేరకు విచ్చేయు ప్రజా ప్రతినిధులు , ఉన్నతాధికారులు ఏర్పాట్లకు , భక్తుల సదు పాయాలకు సంబందిత శాఖల ప్రతిష్టాత్మకమైన శ్రీ స్వామి వారికి సంబందించి దిశా నిర్దేశాల పై సంబంధిత అధికారులకు సూచించారు. ముఖ్యంగా ఆలయ దివ్యవిమాన స్వర్ణగోపుర పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా , వైభవోపేతముగా నిర్వహించుటకు పలు సూచనలు జారీ చేశారు. అన్ని శాఖల అధికారులు పూర్తి సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని సూచించారు. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని పుణ్య నదుల నుండి పవిత్ర జలాన్ని సేకరించి మహాకుంభ సంప్రోక్షణ నిర్వహించుటకు సంకల్పించబడిందని , ఇట్టి నిమిత్తం దేవస్థాన అర్చక , వేద పండితులను పవిత్ర నదీ జలాల సేకరణకు పంపబడు కార్యక్రమాన్ని రాష్ట్ర దేవాదాయ శాఖ కమీషనర్ ఎన్ శ్రీధర్ , యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సమీక్ష సమావేశంలో దేవస్థాన అనువంశిక ధర్మకర్త నరసింహ మూర్తి , అదనపు కలెక్టర్ జి. వీరారెడ్డి , అదనపు డిప్యూటీ కమిషనర్ లక్ష్మికాంతరావు , భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి , ఎ.సి.పిలు సైదులు , రమేశ్ , జిల్లా అగ్నిమాపక శాఖాధికారులు , ఇంజనీరింగ్ అధికారులు , పోలీస్ ఇన్స్ పెక్టర్ లు , ఆలయ అర్చకులు , అధికారులు పాల్గొన్నారు.

## భాను ఏజెన్సీ ఆధ్వర్యంలో డాక్టర్ ఫిక్స్ ఇట్ లిక్విడ్ గురించి అవగాహన సదస్సు



**వేములవాడ జనవరి 30 (మన వార్త ప్రతినిధి జయరపు శ్రీధర్)**
వేములవాడ పట్టణంలోని గురువారం రోజున రోజున భాను ఏజెన్సీ ఆధ్వర్యంలో డాక్టర్ పిక్సెట్ లిక్విడ్ గురించి అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ అవగాహన సదస్సు బిల్లింగ్ కాంట్రాక్టర్స్ దాదాపుగా 40 నుండి 50 మంది వరకు అవగాహన సదస్సు హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమానికి సేల్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ గోపి నాద్ ఈ లిక్విడ్ ఎలా ఉపయోగపడుతుందో వచ్చిన వారికి అవగాహన సదస్సు ద్వారా తెలియజేశారు.

## ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి....



**-ప్రతి విద్యార్థి ఉన్నత ఆశయంతో చదివి సమాజంలో గుర్తింపు పొందాలి..**
**-విద్యార్థినీ విద్యార్థులకు సూచించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు..**
**యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి / 30 / మన వార్త జిల్లా ప్రతినిధి**
ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ప్రతి విద్యార్థి ఉన్నత ఆశయంతో చదివి సమాజంలో మంచి గుర్తింపు పొందాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. గురువారం రోజు యాదగిరిగుట్ట మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ అకస్మిక తనిఖీ చేశారు. మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. సమయపాలన పాటించాలన్నారు. పాఠశాలలో ఉన్న మౌళిక సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. కూర గాయలను , వంట చేస్తున్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులను ఎలా చదువు తున్నారని అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. పదవ తరగతి పరీక్షలలో మెరుగైన ఫలితాలు సాధించాలన్నారు. ఆయా సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. ఉత్తమ ఫలితాలు వచ్చేలా సాధన చేయించే దిశగా ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలన్నారు. కిచెన్ షెడ్ లేకపోవడంతో , ఏఈ కి ఫోన్ చేసి కిచెన్ షెడ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు షీభా , జ్యోతి శంకరయ్య , సుజాత తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ విగ్రహానికి ఘన నివాళి..



**జమ్మికుంట, జనవరి 30( మన వార్త ప్రతినిధి):** జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గ బ్లాక్ బి అధ్యక్షులు వెలుగూరి సదయ్య ఆధ్వర్యంలో నాయకులు జమ్మికుంట పట్టణంలో గాంధీ చౌరస్తాలో గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ భారతదేశంలో రెండు సిద్ధాంతాలు ఒకటి గాంధీ సిద్ధాంతం, మరొకటి గాడ్సే సిద్ధాంతం అని చెప్పారు. జనవరి 30న గాడ్సే అనే హిందూ వాది మహాత్మా గాంధీని అతని తుపాకితో కాల్చడం జరిగిందని గుర్తు చేశారు. భారతదేశ ప్రజలు మరి ప్రపంచ దేశాల నాయకులు గాంధీ సిద్ధాంతాన్ని అనుసరిస్తున్నారని,భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ మహాత్మా గాంధీ సిద్ధాంతంతో ముందుకు వెళ్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రబెల్లి రాజేశ్వరరావు, జమ్మికుంట మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కొలుగూరి శ్రీనివాస్, పొనగంటి రవీందర్, అశోక్ గౌడ్, కిరణ్, పట్టణ మాజీ ఉపాధ్యక్షులు బుర్ర, కుమార్ గౌడ్, తిరుపతి శ్రీనివాస్, గుల్లి సతీష్, సామోజి సుమన్, సలిగంటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిజం వృత్తిని అపవిత్రం చేస్తే ఊరుకునేది లేదు



**-టియూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు...**
**-ఖాజా విరాహత్ అలీ హెచ్చరిక..**


**గజ్వేల్ జనవరి 30(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సమాజ జ్ఞానం, జర్నలిజం విలువల పట్ల అవగాహనా లేకుండా, జర్నలిస్టుల పేరుతో సంచరిస్తూ, దోపిడికి పాల్పడుతూ పవిత్రమైన జర్నలిజం వృత్తికి మచ్చ తెస్తున్న నకిలీ ముఠాలకు తగినరీతిలో బుద్ధి చెప్పక తప్పదని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు ఖాజావిరాహత్ అలీ హెచ్చరించారు. గురువారం నాడు గజ్వేల్ ప్రెస్ క్లబ్ లో జరిగిన గజ్వేల్ నియోజకవర్గ జర్నలిస్టుల సమావేశం, యూనియన్ డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి విరాహత్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఇటీవల కాలంలో జర్నలిస్టుల పేరుతో కొన్ని అసాంఘిక శక్తుల ఆగడాలు మితిమీరి పోతున్నాయని, ప్రజలను, అధికారులను బ్లాక్ మెయిల్ చేస్తూ వసూళ్లకు పాల్పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. అలాంటి ముఠాల కదలికలపై తమ సంఘం కన్నేసి పెట్టిందని, ప్రజాకోర్టులో వారికి శిక్ష పడేలా చర్యలు చేపడుతున్నట్లు విరాహత్ అలీ స్పష్టం చేశారు. సుదీర్ఘ సామాజిక చరిత్ర కలిగి ఉన్న గజ్వేల్ ప్రెస్ క్లబ్ ను స్థాపించి 25యేండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా రజతోత్సవాలు జరిపేందుకు నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమానికి టీయూడబ్ల్యూజే అవిశ్రాంతంగా కృషి చేస్తుందన్నారు. ప్రధాన సమస్యలైన ఇంటి స్థలాలు, ఇండ్లు, ఆరోగ్య పథకం, అక్రెడిటేషన్ కార్డుల మంజూరీ తదితర సంక్షేమ చర్యల అమలు కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎన్నెల్లి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## స్పర్శ లెప్రసీ క్యాంపెయిన్ అవగాహన ప్రతిజ్ఞ...



**యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి / 30 / మన వార్త జిల్లా ప్రతినిధి**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం వడపర్తి గ్రామ తాజా మాజీ సర్పంచ్ మండల పార్టీ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో స్పర్శ లెప్రాసి క్యాంపెయిన్ అవగాహన ప్రతిజ్ఞ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా స్పర్శ ముఖ్యంశాలను గ్రామస్తులకు వివరించిన గ్రామ మాజీ సర్పంచ్.స్పర్శ లేని , ఎర్రని రాగి లేదా గోధుమ రంగు గల మచ్చలు , కాళ్ల చేతులలో తిమ్మిర్లు , చెమటలు రాకుండా ఉన్నటువంటి మచ్చలు చికిత్స ఏం డి టి తో కుష్టి వ్యాధి పూర్తిగా నయమవుతుందని చర్మం పై స్పర్శ కోల్పోయిన మచ్చలు ఉండే వాటిని తాగినప్పుడు లేదా వాటిపై నొప్పి కలిగించినప్పుడు స్పర్శ తెలియకపోతే కుష్టు వ్యాధికావచ్చు మహాత్మా గాంధీ కలలు కన్న విధంగా సమీప భవిష్యత్తులో కుష్టి వ్యాధి రహిత భారత దేశ నిర్మూలనలో కలసి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వడపర్తి గ్రామ తాజా మాజీ సర్పంచ్ మండల పార్టీ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి , ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ కాంచన లక్ష్మి , కిరణ్ మై హెల్త్ అసిస్టెంట్ , సిహెచ్ సునంద , హెల్త్ అసిస్టెంట్ కే. లలిత , ఐలమ్మ , ఆశాలు మరియు వడపర్తి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కలల వంతెన ఎన్నాళ్ళి యాతన...



**ఇల్లంతకుంట జనవరి: 30 (మన వార్తా ప్రతినిధి బొంగోని రాజు)**
ఇల్లంతకుంట అనంతారం వెళ్లే మధ్య రహదారిలో బిక్క వాగు బ్రిడ్జి నిర్మాణం పూర్తిచేయాలని ఏబీవీపీ నాయకులు అక్కేం నాగరాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ 2016-2017 సంవత్సరంలో దాదాపుగా మూడు కోట్ల రూపాయలకు పైగా అంచనాతో మొదలుపెట్టిన బిక్క వాగు బ్రిడ్జి నిర్మాణము ఆర కోరగా సాగిన పనులు అప్పటినుంచి ఇప్పటివరకు ఈ బ్రిడ్జి నిర్మాణం మందకొడిగా సాగుతుందని అన్నారు. చాలా సంవత్సరాల నుండి ఈ బ్రిడ్జి నిర్మాణానికి ఎన్నో ధర్నాలు చేసినామని బ్రిడ్జి లేనప్పుడు వర్షాలు పడి వాగు వచ్చిన టైంలో చాలామంది ప్రమాదవశాత్తుకు గురయ్యారని గత ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి నిర్మాణం జరిగేలా చేశాము కానీ నేటికీ బ్రిడ్జి నిర్మాణం పూర్తి కాకపోవడంతో మండల ప్రజలు ఇల్లంతకుంట మండలానికి ఈ బ్రిడ్జిపై ఎంతోమంది ప్రజలు బిక్కుబిక్కుమంటూ రాత్రిపూట ప్రయాణం సాగిస్తున్నారు. రోడ్డు కి పక్కలకు రక్షణ కవచం లేకపోవడంతో అందులో పడి ప్రమాదాలు జరిగే ప్రాణాలు పోయే అవకాశం ఉంది కాబట్టి స్థానిక ఎమ్మెల్యే మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కమ్మంపల్లి సత్యనారాయణ 2024 లో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మర్చిపోయారని బ్రిడ్జి నిర్మాణం పనులు ఇప్పటివరకు పూర్తి కాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే ఈ విషయాన్ని వెంటనే స్పందించి బ్రిడ్జి నిర్మాణం పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

## ఊరుకొండ పేట ఆంజనేయ స్వామి దేవాలయంలో పురుగులు ఉన్నప్రసాదం



**-రేషన్ బియ్యం తో పులిహోర ప్యాకెట్లు తయారు చేస్తున్న టెండర్ యజమానులు...**
**-భక్తులకు అండగా ఓబిసి జిల్లా బిజెపి అధ్యక్షులు మాజీ సర్పంచ్ నిరంజన్ గౌడ**

**జనవరి 30 (మన వార్త )** నాగర్ కర్నూల్ జిల్లా ఉరుకొండ మండలం ఊరుకొండ పేట ఆంజనేయస్వామి దేవాలయంలో దగ్గర లడ్డు పులిహోర టెండర్ దారుడు రహస్యంగా రేషన్ బియ్యంతో పులిహోర తయారీ భక్తులను మోసం చేస్తున్న టెండర్ యజమానుడు. ఈ విషయం రిపోర్టర్లు అడగగా ప్రభుత్వం నుంచి రీసైక్లింగ్ చేసి వచ్చిన బియ్యాన్ని పులిహోర చేస్తున్నామని టెండర్ యజమానుడు సమాధానం ఇచ్చాడు. ఈ విషయాన్ని స్థానిక బిజెపి నాయకులు నిరంజన్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లిన స్థానిక రిపోర్టర్లు. ఉరుకొండ పేట టెంపుల్ లో వెళ్లి పరిశీలించిన నిరంజన్ గౌడ్ మీడియా మిత్రులతో మాట్లాడుతూ ఊరుకొండ పేట దేవాలయంపై రోజుకు ఒక వార్త వస్తుందని భక్తుల ప్రాణాలతో టెండర్ యజమానులుఆటలాడుతున్నారని ఉరుకొండ దేవాలయానికి వచ్చే భక్తులకు నాసిరకమైన వంటకాలు వండి అలాగే ప్రసాదంలో పురుగులు రావడం నాసిరకంతో ప్రసాదం తయారు చేయడం ద్వారా గుడికి వచ్చే భక్తులు అనారోగ్య పాలవుతారని తక్షణమే అట్టి వారి టెండర్ రద్దు చేయాలని లేనియెడల బిజెపి పార్టీ నుండి ఈ విషయం కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరగకపోతే ధర్నా చేయడానికి అయినా సిద్ధమేనని అన్నారు. ఈ విషయం ఆలయ చైర్మన్ కు రిపోర్టర్ ఫోన్ చేసి తెలుపగా అక్కడున్న పాలకమండల సభ్యులకు మరియు దేవాలయం సిబ్బందికి వెంటనే ఫోన్ చేసి ఆక్కడున్న బియ్యాన్ని దేవాలయం సిబ్బందితో ఆఫీస్ రూమ్ లోకి తరలించారు. బియ్యాన్ని సీజ్ చేయమని చైర్మన్ చెప్పారు . దీనిపైన విచారణ చేపట్టి భక్తులకు అన్యాయం కాకుండా పరిష్కరిస్తానని ఆలయ చైర్మన్ సత్య నారాయణరెడ్డి తెలిపారు. పాలకమండలి సభ్యుడు మల్లేష్ అడగగా భక్తులకు మోసం చేయకూడదని టెండర్దారునికి హెచ్చరించారు. రహస్య రేషన్ బియ్యం పులిహోరపై ఈ విషయంపై ఆలయ ఈవో సత్య చంద్రారెడ్డి ఉన్నతాధికారులు వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలి కోరారు.

## మహా బోధి విద్యాలయంలో ఆర్ట్స్ క్రాఫ్ట్ ఎగ్జిబిషన్ లో తెలంగాణ సాంస్కృతిక శాఖ చైర్మన్ డాక్టర్ వెన్నెల గద్దర్...



**మల్కాజ్గిరి జిల్లా జనవరి 30 మన వార్తా జిల్లా ప్రతినిధి అంతోని :**అల్వాల్ వెంకటాపురం డివిజన్ పరిధిలో మహా బోధి విద్యాలయ ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. విద్యార్థులను మొబైల్,టీవీలకు దూరం పెట్టాలంటే ఆర్ట్స్ క్రాఫ్ట్ వారికి పరిచయం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. దివంగత గద్ద జయంతిని ప్రతి ఏడాది జనవరి 31న అధికారికంగా నిర్వహించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి అనడంతో మంత్రి పొన్నం ప్రభాకర్ దీనిపై స్పందించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాయగా జనవరి31న గద్దర్ జయంతి వేడుకల్ని అధికారికంగా నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని మహా బోధి విద్యాలయం కరస్పాండెంట్,తెలంగాణ సాంస్కృతిక శాఖ చైర్మన్ డాక్టర్ వెన్నెల గద్దర్ అన్నారు. అంబేద్కర్ విద్యా నికేతన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహా బోధి విద్యాలయ వెంకటాపురం లో ప్రజా యుద్ధనౌక దివంగత గద్దర్ 77 వ జయంతి వేడుకలు సందర్భంగా మహా బోధి విద్యాలయ ఆవరణలో ఆర్ట్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ సాంస్కృతిక శాఖ చైర్మన్ డాక్టర్ వెన్నెల గద్దర్,అంబేద్కర్ విద్యా నికేతన్ ట్రస్ట్ చైర్ పర్సన్ విమల గద్దర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన ఆర్ట్స్, క్రాఫ్ట్ లను పరిశీలించారు. సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక శాఖ చైర్మన్ డాక్టర్ వెన్నెల గద్దర్ మాట్లాడుతూ విద్యార్థులు,విద్యతో పాటు క్రీడలు,ఆర్ట్స్ , క్రాఫ్ట్ లను కూడా రాణించేలా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. ఆర్ట్స్ తో పిల్లల్లో సృజిమాత్మకత పెరుగుతుందని, వారి మేదస్సు చురుకుగా పనిచేసేందుకు దోహదపడనుందని వెన్నెల గద్దర్ వివరించారు. కంప్యూటర్ యుగంలో ఆర్ట్స్,క్రాఫ్ట్ కు డిమాండ్ తగ్గలేదని ఆమె తెలియజేశారు. అందులో భాగంగా గద్దర్ తన ఆట,పాటతో తెలంగాణ ప్రజలుతోపాటు ప్రపంచాన్ని తనతట్టు తిప్పుకున్నారని ఆ సందర్భంగా ఆమె స్పష్టం చేశారు. విద్యార్థులు సైతం ఆటపాటల్లో రాణిస్తే వారి భవిష్యత్తు బంగారు బాటలు వేసిన వారవుతామన్నారు. ఈ కార్యక్రమంలోమహా బోధి విద్యాలయ ప్రిన్సిపాల్ భవాని,అడ్మినిస్ట్రేటర్ జి.రాము, ట్రస్ట్ సభ్యులు,స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులతల్లిదండ్రులు,తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ లో మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు..



**జమ్మికుంట, జనవరి 30( మన వార్త ప్రతినిధి):** అమరవీరుల దినోత్సవం సందర్భంగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ యార్డుకు లో అమర వీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. భారత స్వతంత్ర అమరవీరుల దినోత్సవం సందర్భంగా కాటన్ మార్కెట్ ఆవరణలో గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి అమరవీరులకు రెండు నిముషాలు మౌనం పాటించి గాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహత్మా గాంధీ సేవలను,పోరాటాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఛైర్పర్సన్ పుల్లూరి స్వప్న, సదానందం, వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, కమిటి సభ్యులు మార్కెట్ కార్యదర్శి మల్లేశం,గ్రేడ్ 2 కార్యదర్శి, మార్కెట్ సిబ్బంది, రైతులు, అర్తి దారులు, ఖరీదు దారులు, గుమస్తాలు, హమాలి దాడువై కార్మికులు పాల్గొన్నారు.

## సుజాత విద్యానికేతన్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం



**హసన్ పర్తి జనవరి 30(మనవార్త ప్రతినిధి):** 66వ డివిజన్ కేంద్రంలోని సుజాత విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం, పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశము పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారామ్ కర్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, గౌరవ అతిథులుగా నేతాజీ పాఠశాల కరస్పాండెంట్ వలస జ్ఞానేశ్వర్ రావు, రిటైర్డ్ టీచర్ బండ కాళిదాసు హాజరైనారు. 10వ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి వారి అనుభవాలను తమ ఉపన్యాసముల ద్వారా తెలిపారు. ఉపాధ్యాయ వృత్తి లోని సాధక బాధకాలను స్వయంగా, ప్రత్యక్ష అనుభవం ద్వారా తెలుసుకున్నామని, ఉపాధ్యాయ వృత్తి ఎంతో మేధమోదనంతో తరగతి గదిలోని విద్యార్థుల స్థాయి కనుగుణంగా విద్యా బోధన చేస్తూ వారిలో ఉన్న నిగూఢమైన సృజనాత్మకతను వెలికి తీసి ఉత్తమ భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడానికి ఎంత కష్టపడతారో, స్వయంగా తెలుసుకున్నామని తెలియజేశారు. తాము ఈ పాఠశాలలో 13 సంవత్సరముల నుండి చదువుకుంటూ ఈ రోజు పాఠశాలను వదిలి వెళ్లాలంటే చాలా బాధగా ఉన్నదని మాకు విద్యాబుద్ధులు నేర్పి క్రమ శిక్షణతో కూడిన విద్యను అందించిన గురువులను తోటి విద్యార్థులను ఎన్నటికీ మర్చిపోలేమని, జీవితంలో ఇంకా పై స్థాయికి ఎదగడానికి ఈ పదవ తరగతి తొలి మెట్టు అని మేమంతా కష్టపడి ఉపాధ్యాయులు మాపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయమని అన్నారు. అనంతరము ముఖ్య అతిథులుగా విచ్చేసిన 66వ డివిజన్ కార్పొరేటర్ శివకుమార్ మాట్లాడుతూ విద్యార్థుల యొక్క సందేశముల ద్వారా పాఠశాల యొక్క గొప్పతనం విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే విషయంలో రాజీలేని కృషి చేస్తూ 42 సంవత్సరాలుగా ఎందరో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది వారు జీవితంలో ఉన్నత స్థాయిలో నిలబెట్టడం సామాన్యమైన విషయం కాదని అందుకు కృషి చేసిన పాఠశాల ప్రిన్సిపాల్, ఈ పాఠశాలను విజయపథంలో నడిపించడం చాలా గర్వకారణమని కొద్ది సంవత్సరాల్లోనే ఈ పాఠశాల స్వర్ణోత్సవ వేడుకలకు ముస్తాబై అంగరంగ వైభవంగా విద్యా సదస్సులను నిర్వహించే విధంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరము పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతరాం కర్ణ మాట్లాడుతూ అందరి సహకారంతో పాఠశాల నిర్వహిస్తూ నిరంతరం విద్యార్థుల యొక్క విద్యాభివృద్ధిని ఆకాంక్షిస్తూ వారికి క్రమశిక్షణ సహ పాఠ్యాంశములు పర్యావరణహిత కార్యక్రమాలను బోధిస్తూ వారికి జీవన నైపుణ్యాలను నేర్పుతూ ఉత్తమ పౌరులుగా ఎదగడానికి కృషి చేస్తూ ఉన్నామని ఇకముందు కూడా ఎక్కడా రాజీ పడకుండా నిరంతరం విద్యార్థుల అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తామని తెలిపారు. అనంతరం స్వయం పరిపాలన దినోత్సవంలో ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. పదవ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులకు ఆత్మీయ సత్కారం అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు జూపాక నాగరాజు, వెంకట్, ప్రవీణ్, వెంకటేశ్వర్లు, అచ్యుత్ రెడ్డి, రాధాకుమారి, సబిహ, అరుణ, సుచిత్ర, జి సంధ్య, ఎస్ సంధ్య, ఎల్ సరిత, ప్రవళిక, మౌనిక, దేవిక, భవాని, సుధారాణి, లావణ్య, గీత తదితరులు పాల్గొన్నారు.

## నివేషణ స్థలాల కొరకు జర్నలిస్టులు తహసిల్దార్ కు వినతి..




**జమ్మికుంట,జనవరి 30( మన వార్త ప్రతినిధి):**
ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు కేటాయించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు సౌడమల్ల యోహన్ ఆధ్వర్యంలో జమ్మికుంట తహసిల్దార్ గట్ల రమేష్ బాబుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తున్న మేము అద్దె ఇళ్లలో వుంటూ నానా ఇబ్బందులు పడుతున్నామని, ప్రజా పాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై సంపూర్ణమైన నమ్మకం ఉందని, గతంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి పెద్ద పీట వేసిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలనలో వర్కింగ్ జర్నలిస్టులందరికీ నివేషణ స్థలాలు అందించాలని తహసిల్దార్ ను కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మార్వో రమేష్ బాబు వారి సమస్య పరిష్కరించే దిశగా చర్యలు చేపడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు భూపతి సంతోష్, జిల్లా సహాయ కార్యదర్శి దొడ్డే రాజేంద్రప్రసాద్, హుజురాబాద్ డివిజన్ కార్యదర్శి ఏబూషి సంపత్, సహాయ కార్యదర్శి ఖాజా ఖాన్, రవికృష్ణ రచ్చ, నాగపురి రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మిస్సింగ్ కేసు నమోదు..

**జమ్మికుంట, జనవరి 30( మన వార్త ప్రతినిధి):**
డిగ్రీ చదువుతున్న విద్యార్థిని కనబడతమలేదని విద్యార్థి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ వరంగంటి రవి తెలిపారు. సిఐ వివరాల ప్రకారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 16వ వార్డు చెందిన ధ్యారంగుల రమాదేవి మల్లేష్ లకు ఇద్దరు అమ్మాయిలు వారి పెద్ద కూతురు ధ్యారంగుల కావ్య (21) హనుమకొండలోని కనిష్క డిగ్రీ కళాశాలలో డిగ్రీ మూడవ సంవత్సరం చదువుతున్నదని సంక్రాంతి పండగ సెలవుల నిమిత్తం తన స్వగ్రామమైన జమ్మికుంట కి వచ్చింది. ఈ నెల 30 వ తేదినఉదయం తల్లి ఇంటి పనులు చేస్తుండగా కావ్య షాప్ కి వెళ్లి వస్తానని చెప్పి బయటకు వెళ్ళింది,చాలా సేపైనా తిరిగి రాకపోవడంతో చుట్టుపక్కల వారిని, తమకి తెలిసిన బంధువుల ఇళ్లల్లో వెతికారు, అయినప్పటికీ అమ్మాయి ఆచూకీ తెలియకపోవడంతో కావ్య తల్లీ పోలిస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు సీఐ స్పష్టం చేశారు.

## వాసవి క్లబ్ వికేఎస్పీ జమ్మికుంట ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి వేడుక




**జమ్మికుంట,జనవరి30(మనవార్త )** మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా వాసవి క్లబ్ వికెఎస్పి జమ్మికుంట వారి ఆధ్వర్యంలో జమ్మికుంట గాంధీ చౌక్ లోని మహాత్మా గాంధీ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో అధ్యక్షులు అయిత శ్రీనివాస్ కార్యదర్శి గుండా రాజేంద్రప్రసాద్ ట్రెజరర్ సంతోష్ జిల్లా బాధ్యులు గంధే ప్రవీణ్ కుమార్, అయిత సుధాకర్,యాంసాని సమ్మయ్య, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## మదగజరాజలో విశాల్ పాడిన పాట చూశారా..




12 ఏళ్ల క్రితం చిత్రీకరణ పూర్తి చేసుకుని, ఈ ఏడాది సంక్రాంతికి విడుదలై మంచి విజయాన్ని అందుకున్న చిత్రం 'మదగజరాజ'. అదే పేరుతో ఈ నెల 31 తెలుగులో విడుదల కానుంది. ఈ సందర్భంగా చిత్ర బృందం విశాల్ పాడిన 'మై డియర్ లవరు' లిరికల్ వీడియో రిలీజ్ చేసింది. విశాల్ హీరోగా సుందర్ సి తెరకెక్కించిన ఈ సినిమాలో అంజలి, వరలక్ష్మీ శరత్‌కుమార్ హీరోయిన్లు.

## మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన ఆర్యవైశ్య సంఘ నాయకులు ...



జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా జమ్మికుంట ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలో గాంధీ చౌరస్తాలో గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశం బ్రిటిష్ వారి నుండి విముక్తి పొందడంలో మహాత్ముని పాత్ర వెలకట్టలేదని అన్నారు. ఈరోజు భారతదేశ ప్రజలు, ప్రపంచ దేశాల నాయకులు గాంధీ సిద్ధాంతాన్ని అనుసరిస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ నాయకులు జమ్మికుంట మండల ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షులు ఎలిమిల్ల రాజేంద్ర ప్రసాద్,జమ్మికుంట పట్టణ ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షులు కే.ఆర్.వి.నర్సయ్య ,జమ్మికుంట మండల ఆర్య వైశ్య మహాసభ కార్యదర్శి వ్యాంసాని రమేష్, కోశాధికారి గందె ప్రవీణ్ కుమార్,జమ్మికుంట పట్టణ ఆర్య వైశ్య మహాసభ కార్యదర్శి బాదం సురేష్ బాబు,కోశాధికారి భూపతి సంపత్ కుమార్ మరియు జిల్లా నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ముందు అగ్నిప్రమాదం..

**-కేసు నమోదు....**

**జమ్మికుంట, జనవరి 30( మన వార్త ప్రతినిధి):**
గ్రామపంచాయతీ ముందు అగ్ని ప్రమాదం సంభవించిందని కార్యదర్శి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ రవి తెలిపారు. సిఐ వివరాల ప్రకారం 30 వ తేదీన ఉదయం ఆరు గంటల సమయంలో గ్రామ పంచాయతీ సిబ్బంది ముత్యాల పరశురాములు గ్రామపంచాయతీ ముందు అగ్ని ప్రమాదం జరిగినదని గ్రామ పంచాయితీ కార్యదర్శి మూగల అంజిరెడ్డి కి ఫోన్ చేసి తెలుపగా వెంటనే వెళ్లి చూసేసరికి గ్రామపంచాయతీ ముందు ఒక పాత రిక్షా, ఒక కిటికీ మరియు ఒక అల్మారా, అందులోని పుస్తకాలు కాలిపోయాయి అగ్ని ప్రమాదం ఎవరివల్ల జరిగినదో తెలియదని కార్యదర్శి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

## తండేల్ చిత్రానికి సాయి పల్లవి తీసుకున్న రెమ్యూనరేషన్ ఎంతో తెలుసా..




మన సౌత్ ఇండియా లో కొంతమంది హీరోయిన్స్ కి స్టార్ హీరోలతో సమానమైన ఇమేజ్ ఉంటుంది. అలాంటి హీరోయిన్స్ లో ఒకరు సాయి పల్లవి. లేడీ పవర్ స్టార్ అనే టైటిల్ తో ఈమె ఎంత ఫేమస్ అయ్యిందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఈటీవీ లో ప్రసారమయ్యే 'ఢీ' అనే డ్యాన్స్ షో ద్వారా కెరీర్ ని మొదలు పెట్టిన ఈమె, నేడు దేశవ్యాప్తంగా కల్ట్ ఫ్యాన్ బేస్ ని దక్కించుకున్న హీరోయిన్ గా మారిపోయింది. కేవలం తమ అందచందాలను చూపించి సినిమాల్లో అవకాశాలు సంపాదిస్తున్న హీరోయిన్స్ ఉన్న ఈరోజుల్లో, తన టాలెంట్ తో అవకాశాలు సంపాదిస్తూ ఇంతటి ఫ్యాన్ ఫాలోయింగ్ పొందడం అనేది సాధారణమైన విషయం కాదు. గత ఏడాది 'అమరన్' చిత్రం తో సౌత్ ఇండియా షేక్ అయ్యే రేంజ్ బ్లాక్ బస్టర్ ని కొట్టి, నటన పరంగా కూడా మంచి మార్కులు తెచ్చుకున్న సాయి పల్లవి, ఫిబ్రవరి 7న 'తండేల్' చిత్రంతో మరోసారి మన ముందుకు రాబోతుంది. ఈ చిత్రానికి యూత్ ఆడియన్స్ లో ఇంత మంచి క్రేజ్ రావడానికి ప్రధాన కారణాలలో ఒకటి పాటలు అయితే, మరొక కారణం సాయి పల్లవి అని చెప్పొచ్చు. ఇందులో నాగ చైతన్య ని తగ్గించే ఉద్దేశ్యం ఎవరికీ లేదు కానీ, ఆయన గత చిత్రాలు వరుసగా ఫ్లాప్స్ అవ్వడం వల్ల, ఆడియన్స్ లో నాగ చైతన్య సినిమాలకు కాస్త క్రేజ్ దక్కింది. అదే సమయంలో సాయి పల్లవి ఒక సినిమాలో హీరోయిన్ గా చేసేందుకు అంగీకారం తేలిందంటే, కచ్చితంగా ఆ చిత్రంలో మంచి కంటెంట్ ఉండే ఉంటుంది అని ప్రేక్షకులు బ్లైండ్ గా ఫిక్స్ అయిపోతున్నారు. అలా ఫిక్స్ అవ్వడం వల్లే నేడు 'తండేల్' చిత్రానికి ఇంత క్రేజ్ రావడంలో ఒక కారణంగా మారింది సాయి పల్లవి. ఇదంతా పక్కన పెడితే ఈ సినిమాకి ఆమె తీసుకున్న రెమ్యూనరేషన్ ఇప్పుడు సోషల్ మీడియా లో హాట్ టాపిక్ గా మారింది. అమరన్' చిత్రానికి కేవలం మూడు కోట్ల రూపాయిల రేంజ్ రెమ్యూనరేషన్ ని అందుకున్న సాయి పల్లవి, 'తండేల్' చిత్రానికి ఏకంగా ఆరు కోట్ల రూపాయిల రెమ్యూనరేషన్ ని అందుకున్నట్టు తెలుస్తుంది. ఈ చిత్రం లో హీరోగా నటించిన నాగ చైతన్య కేవలం 5 కోట్లు మాత్రమే తీసుకోవడం గమనార్హం. మిగతావి సినిమా సూపర్ హిట్ అయితే లాభాల్లో కాస్త వాటా ఇస్తానని నిర్మాత అల్లు అరవింద్ నాగ చైతన్య కి మాట ఇచ్చాడట. సాయి పల్లవి కి ఎందుకు అంత రెమ్యూనరేషన్ అంటే, ఆమెకి తెలుగు తో పాటు తమిళం, మలయాళం లో కూడా మంచి క్రేజ్ ఉంది. ఈ సినిమాకి ఆ భాషల్లో టికెట్స్ తెగితే అది సాయి పల్లవి కారణంగానే అని చెప్పొచ్చు. అందుకే ఆమెకు అంత రెమ్యూనరేషన్ ఇచ్చారట. ఈ సినిమా హిట్ అయితే ఆమె రెమ్యూనరేషన్ పది కోట్ల రూపాయలకు ఎగబాకిన ఆశ్చర్యపోనక్కర్లేదు.